## గాయత్రి మహిమ : మహనీయుల మహితోక్తులు

ఏ ప్రకారం పుష్పముల సారం మధువో, క్షీరంలోని సారం ఘృతమో – అదే ప్రకారం సమస్త వేదముల సారం గాయత్రి. సిద్ధించిన గాయత్రి కామధేనువుతో సమానం. గంగ శరీరపు మురికిని నిర్మూలించినట్లే. గాయత్రి అనే బ్రహ్మగంగచే ఆత్మ పవిత్రం చేయబడుతుంది. ఎవరు గాయత్రిని వదిలి ఇతర ఉపాసనలు చేస్తారో, వారు సిద్ధాన్నమును వదలి భిక్షాటనకు వెళ్లిన మూర్ఖునితో సమానులు. కోరికలను నెరవేర్చుకొనుటకు, తపోవృద్ధికి గాయత్రి కంటే శ్రేష్ఠమైనది ఏదీ లేదు. **– వేదవ్యాస మహర్షి**

గాయత్రి భక్తి యొక్క స్వరూపం. ఎక్కడ గాయత్రి ఉంటుందో అక్కడ నారాయణుడు నివాసముండటంలో ఎలాంటి సందేహమూ లేదు. **– నారద మహర్షి**

వేదములు, యజ్ఞం, దానం, తపం గాయత్రీ మంత్రం యొక్క ఒక్క కళకుకూడా సమానము కావు. **– విశ్వామిత్ర మహర్షి**

ఏ ద్విజుడు ఉభయ సంధ్యలలో గాయత్రి జపిస్తాడో అతడు వేదాధ్యయన ఫలం పొందుతాడు. **– మనువు**



గాయత్రిని తెలుసుకొన్నవానికి నిస్సందేహంగా స్వర్గప్రాప్తి కలుగుతుంది. **– శంఖ ఋషి**

మందమతులు, కుమార్గగాములు, అస్థిరమతులు కూడా గాయత్రీ ప్రభావంతో ఉన్నత పదవులు పొందుతారు. తర్వాత సద్గతి పొందుట నిశ్చయం. **– వశిష్ఠ మహర్షి**

గాయత్రి ప్రతాపంచేత కఠిన దోషములు, దుర్గుణములు క్షాళన చేయబడుతాయి. **– అత్రి ముని**

బ్రహ్మపూర్వక గాయత్రి జపం వల్ల, తాజా ఉసిరిపండ్లు సేవించటం వల్ల మనుషులు దీర్ఘజీవనులౌతారు. **– చరక ఋషి**

గాయత్రీ మంత్ర నిరంతర జపం రోగులు స్వస్థత పొందుటకు, ఆత్మోన్నతికి ఉపయోగకరం, స్థిర చిత్తంతో, శాంత హృదయంతో చేసిన జపం ఆపద కాలంలో సంకటములు తొలగిస్తుంది.

**– మహాత్మ గాంధీ**

ఋషులు మనకిచ్చిన అనేక రత్నములలో అనుపమ రత్నం గాయత్రి. దానివల్ల బుద్ధి పవిత్రమవుతుంది.

**– మదన మోహన మాలవ్యా**



భరత వర్షమును మేల్కొల్పిన మంత్రం చాలా సరళం. ఒక్క శ్వాసతోనే దానిని ఉచ్చరించవచ్చు. అది గాయత్రి మంత్రము. ఈ పవిత్ర మంత్రమును అభ్యసించుటలో తార్కికతకు, ఊహాపోహలకు, మత భేదాలకు ఏవిధమైన అవకాశమూ లేదు. **– రవీంద్రనాథ్ టాగూర్**

మనం సార్వభౌమిక గాయత్రీ ప్రార్ధనపై ఆలోచించిన యెడల ఈ మంత్రం ఎంత మహత్తరమో తెలుస్తుంది. రాముని పొందుట సర్వోత్కృష్టమైన కార్యం. గాయత్రి ఉద్దేశ్యం కామరుచిని విడనాడి రామరుచి యందు లగ్నమగుట. ఎవరిబుద్ధి పవిత్రమో వారే రాముని పొందగలరు. బుద్ధి ఎంత పవిత్రంగా ఉండాలని గాయత్రి నిర్దేశిస్తుంటే – అతడు రాముని కాముని కంటె శ్రేష్ఠుడని గ్రహిస్తాడు.

**– స్వామి రామతీర్థ**

గాయత్రీ మంత్ర మెలాంటిదంటే – దాని వలన అధ్యాత్మిక భౌతిక లాభాలు రెండూ ఒనగూడుతాయి. **– స్వామి రామతీర్థ**

నేను ప్రజలకు చెప్పునదేమనగా – దీర్ఘ సాధనల అవసరం లేదు; చిన్నదైన గాయత్రీ సాధన చేసిచూడండి. గాయత్రీ జపం వల్ల సిద్ధులు చేకూరుతాయి. మంత్రం చిన్నదే కాని దీని శక్తి అమోఘం.

**– రామకృష్ణ పరమహంస**



పరమాత్మ నుండి కోరదగినది సద్బుద్ధియే. పరమాత్మ ఎవరి యందు ప్రసన్నుడౌతాడో వానికి సద్బుద్ధిని ప్రసాదిస్తాడు. గాయత్రి సద్బుద్ధి మంత్రం అందువలన గాయత్రీ మంత్రం అన్ని మంత్రములకు శిరోమణిగా పేర్కొనబడింది.

★★★

## ఉపాసనా పద్ధతి

### పవిత్రీకరణం

ఎడమ చేతిలో తీసికొని, కుడిచేతితో మూసి మంత్రోచ్చారణ చేసి ఆ జలమును కుడిచేతితో శిరస్సున చల్లుకోవాలి.

ఓం అపవిత్రః పవిత్రో వా సర్వావస్థాం గతోపి వా
యః స్మరేత్పుండరీకాక్షం స బాహ్యాభ్యంతరశ్శుచిః
ఓం పునాతు పండరీకాక్షః పునాతు పుండరీకాక్షః పునాతు.

### ఆచమనం

వాక్కు, మనస్సు, అంతఃకరణ – ఈ మూడూ శుద్ధి కావటానికి మూడుసార్లు మంత్రపూత జలంతో ఆచమనం చేయాలి.

ఓం అమృతోపస్తరణమసి స్వాహా
ఓం అమృతాపిధానమసి స్వాహా
ఓం సత్యం యశః శ్రీర్మయి శ్రీః శ్రయతాం స్వాహా.

## శిఖాబంధనం

శిఖ అనే సాంస్కృతిక ధ్వజంద్వారా సునిశిత మేధాశక్తి తేజస్సు ప్రవేశిస్తున్నట్లు మంత్రం చదువుతూ, భావనచేస్తూ శిఖపై కుడిచేతి వ్రేళ్లను తడిచేసికొని స్పృశించాలి.

ఓం చిద్రూపిణి మహామాయే దివ్యతేజస్సమన్వితే
తిష్ఠ దేవి శిఖామధ్యే తేజోవృద్ధిం కురుష్వ మే ॥

## ప్రాణాయామం

ఓం భూః ఓం భువః ఓం మహః ఓం జనః ఓం తపః
ఓం సత్యం ఓం తత్సవితుర్వ రేణ్యం
భర్గోదేవస్య ధీమహి, ధియో యోనః ప్రచోదయాత్ ॥
ఓం ఆపోజ్యోతిరసోఽ మృతం బ్రహ్మభూర్భువః స్వః ఓం॥

ఈ మంత్రం చదివిన తరువాత నిదానంగా 3 సార్లు గాలి పీల్చి విడువవలెను. లోనికి తీసుకొనునపుడు ప్రాణశక్తిని సవితా



తేజస్సును తీసికొనినట్లు, విడచునపుడు మనలోని మాలిన్యములను వదలివేయుచున్నట్లు భావించవలెను. సూర్యుని ధ్యానించుచూ ఇట్లు చేయవలెను.

## న్యాసం

ఎడమచేతిలో నీరు తీసికొని, కుడిచేతి అయిదు వ్రేళ్లతో ఆ నీటిని స్పృశించి మంత్రోచ్చారణతోపాటు నిర్దేశించిన శరీరాంగాలను స్పృశించాలి. ముందు ఎడమవైపు, తరువాత కుడివైపు అవయవాలను స్పృశించాలి. ఇది న్యాసకర్మ. దీనివలన శరీరమందలి అతి మహత్తర అంగముల యందు పవిత్రత నిండునట్లు, దైవీచేతన వానిని జాగృతం చేస్తున్నట్లు, శక్తినొందిన అవయవములు సంయమనం కలిగి ఉండేటట్లుగా భావించాలి. వానిని సత్కార్యములకు వినియోగించాలి.

ఓం వాఙ్మే ఆస్యేస్తు (రెండు పెదవులు)
ఓం నసోర్మే ప్రాణోఽ స్తు (రెండు నాసికా రంధ్రములు)
ఓం అక్ష్ణోర్మే చక్షురస్తు (రెండు నేత్రములు)
ఓం కర్ణయోర్మే శ్రోత్రమస్తు (రెండు చెవులు)
ఓం బాహ్వోర్మే బలమస్తు (రెండు భుజములు)
ఓం ఊర్వోర్మే ఓజోస్తు (రెండు తొడలు)



ఓం అరిష్టాని మేఅంగాని తనుస్తన్వా మే సహ సంతు (సమస్త శరీరము)

## పృథ్వీ పూజనం

మనకు అన్నం, జలం, వస్త్రం, జ్ఞానం, ఇతర జీవితావసర వస్తువులు మాతృభూమి నుండి లభిస్తున్నాయి. మాతృభూమిని తల్లివలె ప్రగాఢ శ్రద్ధతో ప్రేమించి, పూజించాలి. తల్లి ఋణం తీర్చుకోవడానికి ప్రయత్నించాలి. ఆ తల్లికి తనయులైనందున, ఆ తల్లి ఉత్కృష్ట గుణములు మనయందు నిండి ఉన్నట్లు భావించుచూ పూజించాలి.

ఓం పృథ్వి త్వయా ధృతా లోకా దేవి త్వం విష్ణునాధృతా ।
త్వంచ ధారయ మాం దేవి పవిత్రం కురుచాసనమ్ ॥

## చందన ధారణ

ఈ మంత్రంతో చందనం, కుంకుమ కుడి అనామికతో ధరించవలెను.

ఓం చందనస్య మహత్పుణ్యం, పవిత్రం పాపనాశనం ।
ఆపదాం హరతే నిత్యం లక్ష్మీ స్తిష్ఠతి సర్వదా ॥



## గురు పూజనం

ఓం గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గరుర్దేవో మహేశ్వరః ।
గురుర్దేవ పరబ్రహ్మా తస్మై శ్రీగురవే నమః ॥

అఖండ మండలాకారం, వ్యాప్తం యేన చరాచరమ్ ।
తత్పదం దర్శితం యేన, తస్మై శ్రీగురవే నమః ॥
ఓం శ్రీ గురవేనమః, ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి

## గాయత్రీ పూజనం

వేదమాత, దేవమాత, విశ్వమాత, సద్జ్ఞానం, సద్భావములకు అధిష్ఠాత్రి, సృష్టికి అధికారిణి గాయత్రీమాత.

ఆయాతు వరదే దేవి, త్ర్యక్షరే బ్రహ్మావాదిని ।
గాయత్రి ఛందసాం మాతః, బ్రహ్మయోనే నమోస్తుతే ॥

ఓం శ్రీ గాయత్రై నమః, అవాహయామి, స్థాపయామి.
ధ్యాయామి. తతో నమస్కారం కరోమి.

ఓం స్తుతా మయా వరదా, వేదమాతా, ప్రచోదయన్తాం, పావమానీ ద్విజానాం ఆయుః ప్రాణం, ప్రజాం, పశుం, కీర్తిం, ద్రవిణం, బ్రహ్మవర్చస మహం దత్వా వ్రజత బ్రహ్మ లోకమ్.

తరువాత గాయత్రీ మంత్రం 108 లేక 3×108 సార్లు జపం చేయాలి. తులసి లేక చందనమాల దేనినైనా ఉపయోగించవచ్చు.

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ ॥

తరువాత

ఉత్తమే శిఖరే దేవి! భూమ్యాం పర్వతమూర్ధని
బ్రాహ్మణేభ్యో భ్యనుజ్ఞాతా గచ్ఛదేవీ యథా సుఖం॥

## సూర్యార్ఘ్యం

మంత్రజపం పూర్తి చేసిన తరువాత ఈ క్రింది మంత్రం చదువుతూ పంచపాత్రలోని నీటితో సూర్యునికి అర్ఘ్యమివ్వవలెను. సాధకుడు తన వ్యక్తిత్వాన్ని సంపూర్ణ విశ్వకుటుంబానికి సమర్పణ చేస్తున్నట్లు భావించవలెను.

ఓం సూర్యదేవ సహస్రాంశో తేజోరాశే జగత్పతే ।
అనుకంపయ మాం భక్త్యా గృహాణార్ఘ్యం దివాకర।
ఓం సూర్యాయ నమః ఆదిత్యాయ నమః భాస్కరాయ నమః



## గాయత్రీ హారతి

జయతి జయ గాయత్రీమాతా। జయతి జయ గాయత్రీమాతా।
సత్ మారగ్ పర్ హమే చలావో జోహై సుఖదాతా ।

ఆదిశక్తి తుం అలఖ నిరంజన జగపాలన కర్త్రీ
దుఃఖ, శోక, భయక్లేశ కలహా, దారిద్ర్య దైన్య హంత్రీ ॥

బ్రహ్మరూపిణీ ప్రణత పాలినీ, జగద్ధాత్రి అంబే ।
భవ భయ హారీ, జనహితకారీ, సుఖదా జగదంబే ॥

భయహారిణి, భవతారిణి అనఘే, అజఆనందరాశీ
అవికారీ, అఘహరీ అవిచలిత, అమలే, అవినాశీ ॥

కామధేను సత్ చిత్ ఆనందా, జయ గంగా గీతా
సవితాకీ శాశ్వతీశక్తి తుం సావిత్రీ సీతా ॥

ఋగ్, యజు సామ అథర్వ ప్రణయినీ ప్రణవమహామహిమే
కుండలినీ సహస్రార సుషుమ్నా శోభా గుణగరిమే ॥

స్వాహా, స్వధా, శచీ, బ్రహ్మాణీ, రాధా, రుద్రాణీ
జయ సతరూపా, వాణీ, విద్యా, కమలా, కళ్యాణీ ॥



జననీ హమ్‌హై దీనహీన దుఃఖదారిద్‌కే ఘేరే
యదపి కుటిల కపటీ కపూత తవు బాలక్ హై తేరే ॥

స్నేహ సనీ, కరుణామయి మాతా చరణ శరణ దీజై
బిలఖ్ రహే హమ్ శిశు సుత తేరే దయాదృష్టి కీజై ॥

కామ, క్రోధ, మద, లోభ, దంభ, దుర్భావ ద్వేష హరియే
శుద్ధబుద్ధి, నిష్పాప హృదయ, మనకో పవిత్ర కరియే ॥

తుం సమర్థ సబ్ భ్రాంతి తారిణీ తుష్టి పుష్టి త్రాతా
సత్‌మారగ్ పర్ హమే చలావో జోహై సుఖదాతా ॥

జయతి జయ గాయత్రీమాతా
జయతి జయ గాయత్రీమాతా ॥

★★★



# గాయత్రీ చాలీసా పఠన మహిమ

**ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం ।**
**భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ ॥**

శ్రీగాయత్రి దివ్యశక్తులకు తల్లి. ఆమెలో ఎన్ని దివ్యశక్తులు ఇమిడి ఉన్నాయో నేటి కాలంలో అరుదైన ఏ శక్తివంతులకో తెలుస్తుంది. ప్రాచీన ఋషులు, మునిపుంగవులు తమతమ సాధనలతో కూడిన అనుభవం ఆధారంగా ఆమె మహిమను గానం చేశారు. ఆ మహిమను జన సామాన్యమునకు తెలియజేయుటకై పరమపూజ్య గురుదేవులు పండిత శ్రీరామ శర్మ ఆచార్యజీ గాయత్రీ చాలీసాను రచించారు.

ఈ గాయత్రీ చాలీసాను నియమపూర్వకంగా పఠిస్తే శ్రీగాయత్రి యొక్క శక్తులు తెలుస్తాయి. ఔషధంయొక్క గుణం ధర్మం తెలుసుకున్న తర్వాతనే దాని ప్రయోజనం పొందగలము. అదే విధంగా భగవతి గాయత్రి యొక్క శక్తుల నుండి ప్రయోజనం పొందుటకై ఆమె శక్తులమహిమను తెలుసుకోవాలి. అందుకే గాయత్రీ చాలీసా రచించబడింది. దీనిని నిత్యమూ పఠించుటచే శ్రీగాయత్రి యొక్క శక్తుల అవగాహన కలుగుతుంది. సముద్రాన్ని మథించుటచే

పద్మాలుగు రత్నములు మాత్రమే వెలువడినవి. కాని ఈ గాయత్రీ మంత్రంలో 24 రత్నాలు నిండిఉన్నాయి. వాటిని ఉపయోగించుకొని తాను శ్రేష్ఠుడుగా రూపొందడం మనిషి చేతుల్లోనే ఉంది. అట్లే అగుగాక! గాయత్రీ ఉపాసనకు ఇది ప్రథమ చరణం.

శ్రీ గాయత్రీ చాలీసాను పఠించుటచే గాయత్రి వేదమాత, దేవమాత, విశ్వమాత అనే మన దృఢనిశ్చయానికీ, మన శ్రద్ధ భక్తి, నిష్ఠలకూ అమితమైన బలం చేకూరుతుంది. పరుసనేది మహిమ తెలుసుకున్న వ్యక్తి దానిని పొందుటకై ప్రయత్నం చేస్తాడు. దానిని ఉపయోగించుకొని ప్రయోజనం పొందుతాడు. రండి! మనమందరమూ చాలీసా గానం చేద్దాం. ఆమెస్వరూపమునుచూస్తూ గాయత్రీ మాత కృపా ప్రసాదాన్ని స్వీకరిద్దాం.



# గాయత్రీ చాలీసా

## దోహా:

**హ్రీం, శ్రీం, క్లీం, మేధా, ప్రభా జీవన జ్యోతి ప్రచండ ।**
**శాంతి, క్రాంతి, జాగృతి ప్రగతి, రచనా శక్తి అఖండ ॥**

**జగతి జనని, మంగల కరని, గాయత్రీ సుఖధామ ।**
**ప్రణవోం సావిత్రీ, స్వధా, స్వాహా, పూరన కామ ॥**

మహాసరస్వతి, మహాలక్ష్మి, మహాకాళీ రూపములు ధరించిన ఓ గాయత్రీమాతా! నీవు మా జీవితంలో జ్ఞానజ్యోతిని ప్రకాశింపచేసేదానవు. మాకు ధారణాశక్తిని, అఖండశక్తిని ప్రసాదించుదానవు. నీవు విశ్వమాత రూపంలో ప్రపంచానికి శుభము చేకూర్చుదానవు. నీలో సకల సుఖాలు నివసిస్తున్నాయి. ఓ సావిత్రీ, స్వాహా, స్వధా స్వరూపములుగల, కోరికలను పూర్తిగా తీర్చే తల్లి గాయత్రీ, నీకు ప్రణమిల్లుచున్నాము.

**1. భూర్భువః స్వః ఓం యుత జననీ ।**
**గాయత్రీ నిత కలిమల దహనీ ॥**



భూమి, పాతాళం, స్వర్గములలో ఎక్కడెక్కడ ఓంకారం వ్యాప్తి చెంది ఉందో గాయత్రీ అక్కడ నీవుకూడా నివసించు దానవు. కలి ప్రభావాన్ని నశింపచేయుదానవు.

**2. అక్షర చౌబిస పరమ పునీతా ।**
**ఇసమే బసే, శాస్త్ర, శ్రుతి, గీతా ॥**

నీ (గాయత్రి యొక్క) ఇరవై నాలుగు అక్షరాలు పరమ పవిత్రమగుటచే పుణ్యాన్ని కలుగజేసేవి. ఈ అక్షరాలలో సకల శాస్త్రాలు, శృతులు, గీతలాంటివి ఒకచోట గుమిగూడి ఉన్నాయి. శాస్త్రాలలాంటి వాటిని చదువుటలో అసమర్థులైన వ్యక్తులు ఈ 24 అక్షరాలు జపించుచూ స్మరించుటచే శాస్త్రాధ్యయన ఫలితాన్ని పొందుతారు.

**3. శాశ్వత సతోగుణీ సత రూపా ।**
**సత్య సనాతన సుధా అనూపా ॥**

నీ ఈ 24 అక్షరాలు శాశ్వతమైనవి, సత్త్వగుణ సంపన్నమైనవి, సనాతనమైనవి, సత్యమార్గాన్ని చూపించేవి, అమృత తుల్యమైన శుభాన్ని చేకూర్చుతూ సక్రమ మార్గాన నడిపించేవి.



**4. హంసారూఢ సితంబర ధారీ ।**
**స్వర్ణ కాంతి శుచి గగన బిహారీ ॥**

ధవళ వస్త్రాలు ధరించిన దానవు, బంగారు కాంతితో విరాజిల్లుతూ, హంసమీద గగనమార్గాన విహరించుచున్న అమ్మా గాయత్రీ!

**5. పుస్తక పుష్ప కమండలు మాలా ।**
**శుభ్రవర్ణ తను నయన విశాలా ॥**

నీ యొక్క ఒక చేతిలో పుస్తకం, రెండవ చేతిలో పుష్పం, మూడవచేతిలో కమండలం, నాల్గవ చేతిలో మాల శోభిస్తున్నాయి. శుభ్రవర్ణము కలదానా, విశాల నేత్రాలు గల గాయత్రీమాతా ।

**6. ధ్యాన ధరత పులకిత హియ హోఈ ।**
**సుఖ ఉపజిత, దుఃఖ దురమతి ఖోఈ ॥**

నీ స్వరూపాన్ని ధ్యానించుటచే మా హృదయం పులకిస్తుంది. మా హృదయం ఆనందోల్లాసాలతో నిండి పోతుంది. దుఃఖం, దుష్ప్రవృత్తులు నశించిపోతున్నాయి. మాకు సుఖ సంపదలు ప్రాప్తిస్తున్నాయి.

**7. కామధేను తుమ సుర తరు ఛాయా ।**
**నిరాకార కీ అద్భుత మాయా ॥**

ఏవిధంగా కల్పవృక్షము, కామధేనువు మనసులోని కోరికలను తీరుస్తాయో - అదేవిధంగా నీవు నీ సాధకుల సాత్త్వికమైన మనసులలోని సకల కోరికలను తీరుస్తావు. నీకు ఆకారము లేదు; వికారము లేదు. అయినా నీ మాయ అంతులేనిది. అది అద్భుతం; కనబడదు కాని అనుభవించబడగలదు.

**8. తుంహారీ శరణ్ గహై జో కోఈ ।**
**తరై సకల సంకట సోం సో ఈ ॥**

ఏవ్యక్తి అయినా నీశరణు పొందితే, అతడు అన్ని బాధలనుండి, దుఃఖాల నుండి విముక్తుడవుతాడు; సుఖమైన, శాంతియుతమైన జీవితాన్ని గడుపుతాడు.

**9. సరస్వతీ లక్ష్మీ తుమ్ కాలీ ।**
**దిపై తుంహారీ జ్యోతి నిరాలీ ॥**

ఓ తల్లీ! నీవు సరస్వతివి, నీవే లక్ష్మివి, నీవే మహాకాళివి. నీ ఈ మూడు రూపాలలో నీ దివ్యజ్యోతి అపూర్వంగా దేదీప్యమానంగా ఉంది.



**10. తుంహారీ మహిమ పార న పావేం ।**
**జో శారద శతముఖ గుణ గావేం ॥**

నీ మహిమ సాటిలేనిది. దీనికి అవధి లేదు. ఆదిశేషుడు, సరస్వతి వేనోళ్ల గానం చేసినా, నీ మహిమ యొక్క అవధులు తెలుసుకొనజాలరు.

**11. చార్ వేద కీ మాతు పునీతా ।**
**తుమ్ బ్రహ్మాణీ గౌరీ సీతా ॥**

నీవు నాల్గువేదాల (ఋగ్, యజు, సామ, అధర్వ)కు తల్లివి. నీవు బ్రాహ్మణివి, గౌరివి. నీవే పతివ్రతా శిరోమణివి.

**12. మహామంత్ర జితనే జగ మాహీం ।**
**కోఊ గాయత్రీ సమ నాహీం ।**

ప్రపంచంలో ఎన్నెన్ని మంత్రాలున్నాయో వాటిలో నీకు సమానమైనదేదీ గతంలో లేదు. వర్తమానంలోనూ లేదు. భవిష్యత్తులోనూ ఉండబోదు. నీవు సకల మంత్రాలకు శిరోమణివి.

**13. సుమిరత హియ మేం జ్ఞాన ప్రకాసై ।**
**ఆలస పాప అవిద్యా నాసై ॥**



ఈ మంత్రాన్ని ఎల్లప్పుడూ జపించుటచే మానవ హృదయంలో జ్ఞానం ప్రకాశిస్తుంది. పాపం అజ్ఞాన రూపమైన అంధకారం నశించిపోతాయి. కింకర్తవ్య విమూఢత నశిస్తుంది. స్ఫూర్తి కలుగుతుంది. పుణ్యం జ్ఞానం కలుగుతాయి.

**14. సృష్టి బీజ జగ జనని భవానీ ।**
**కాలరాత్రి వరదా కళ్యాణీ ॥**

అమ్మా! నీవు సృష్టికి బీజానివి. జగజ్జననివి. హే భవానీ! నీవే కాళరాత్రివి. నీవే విశ్వానికి శుభం కలుగజేసేదానవు.

**15. బ్రహ్మా విష్ణు రుద్ర సుర జేతే ।**
**తుమ సోం పావేం సురతా తేతే ॥**

ఓ సర్వశక్తివంతురాలైన ఆద్యశక్తీ! బ్రహ్మకి సృష్టిచేసే, విష్ణువుకి పాలించే, శివునికి సహాయం చేస శక్తిని నీవే ప్రసాదించావు. ఇతర దేవతాగణానికి కూడా దేవత్వం నీవు ప్రసాదించినదే.

**16. తుమ్ భక్తన కీ భక్త తుంహారే ।**
**జననిహిం పుత్ర ప్రాణ తే ప్యారే ॥**



ఓ దయామయీ! నీవు భక్తులకు ఒకే ఆశ్రయదాతవు. భక్తులు నీవారు. నీవు భక్తులదానవు. నీకు ఈ భక్తులైన పుత్రులు ప్రాణాలకంటె అధిక ప్రియపాత్రులు.

**17. మహిమా అపరంపార తుంహారీ ।**
**జయ జయ జయ త్రిపదా భయ హారీ ॥**

ఓ గాయత్రీ మాతా! నీ మహిమను కొనియాడలేము. సకల భయసమూహాన్ని నశింపజేసే త్రిపద గాయత్రీ మాతా! నీకు కేవలం జయజయధ్వానాలు చేయుటచే సమస్త భయము పటాపంచలై పోతుంది.

**18. పూరిత సకల జ్ఞాన విజ్ఞానా ।**
**తుమ్ సమ అధిక న జగమేం ఆనా ॥**

ఈ నిఖిల విశ్వ బ్రహ్మాండంలో ఏజ్ఞాన విజ్ఞానమైతే వ్యాపించి ఉందో అదంతా నీ సృష్టియే. ఈ ప్రపంచంలో నిన్ను మించినది ఏదీ లేదు.

**19. తుమహిం జాని కఛు రహై న శేషా ।**
**తుమహిం పాయ్ కఛు రహై న క్లేశా ॥**

ఓ జ్ఞానేశ్వరీ! నీవు అనంత జ్ఞానానికి భాండాగారము. నిన్ను తెలుసుకొన్న పిదప ఇంక తెలుసుకొనవలసినది ఏమీ ఉండదు. నిన్ను పొందిన పిదప నిన్ను తెలుసుకున్న వాడు నిష్కామి అవుతాడు. అతడికి పొందవలసినది మరేదీ ఉండదు.

**20. జానత తుమహిఁ తుమహిఁ హ్వై జాఈ ।**
**పారస పరసి కుధాతు సుహాఈ ॥**

ఓ సర్వోత్కృష్ట శక్తిధారిణీ మాతా! నీ జ్ఞానం కలిగినమీదట సాధకుని అస్తిత్వం నీలోనే ఇమిడిపోతుంది అతనికి వేరే ఎలాంటి అస్తిత్వం ఉండదు. పరసువేది స్పర్శచే ఇనుము బంగారంగా మారుతుంది. అదేవిధంగా నీ సాధకుడు నీవలె మారిపోతాడు.

**21. తుంహరీ శక్తి దిపై సబ ఠా ఈఁ ।**
**మాతా తుమ్ సబ ఠౌర సమాఈ ॥**

నీ దివ్యమైన శక్తి సర్వత్రా వ్యాపించిఉంది. నీ దివ్య శక్తి యొక్క కాంతిలేని స్థలం ఈ ముల్లోకాలలోనూ ఏదీ లేదు. సర్వ వ్యాపివైన ఓ అమ్మా! గాయత్రీ! నీవు ముల్లోకాలలో నిండిఉన్నావు.



**22. గ్రహ నక్షత్ర బ్రహ్మాండ ఘనేరే ।**
**సబ్ గతివాన్ తుంహారే ప్రేరే ॥**

విశ్వ బ్రహ్మాండంలో సకల గ్రహ నక్షత్రాలు నీ ఆదేశంతోనే నడుస్తాయి. అట్లే జీవసృష్టి యొక్క సకల క్రియా కలాపాలు నీ ప్రేరణతోనే జరుగుతున్నాయి.

**23. సకల సృష్టికీ ప్రాణ విధాతా ।**
**పాలక పోషక నాశక త్రాతా ॥**

నీవు సకల సృష్టిని ప్రాణవంతం చేశావు నీ ప్రేరణతోనే సృష్టి యొక్క ఉత్పత్తి, పాలన, సంహారం జరుగుతున్నాయి. ఈ భవసాగరం నుండి భక్తులను నీవే దాటిస్తావు.

**24. మాతేశ్వరీ దయా వ్రతధారీ ।**
**సన తరే పాతకీ భారీ ॥**

ఓ దయామయి! మాతా! నీవు దయావ్రతాన్ని ధరించిన దానవు. నీవు అత్యంత దయార్ద్రహృదయురాలవు. నీ దయా కృపలతో మహాపాపి కూడా సంసార సాగరాన్ని దాటిపోతాడు.



**25. జాపర కృపా తుంహారీ హోఈ ।**
**తాపర కృపా కరేఁ సబ కోఈ ॥**

ఎవనిమీద నీకు కృప కలుగుతుందో అతనిమీద అందరూ కృపచూపుతారు. బలవంతునికంటే బలవంతుడైన విరోధి కూడా అతనికి ఎలాంటి కష్టాన్నీ కలుగజేయలేడు.

**26. మంద బుద్ధి తే బుధి బల పావేఁ ।**
**రోగీ రోగ రహిత హ్వై జావేఁ ॥**

మందబుద్ధితోనూ, విద్యాభ్యాసంలో నిర్బలుడుగానూ వ్యాకులత చెందిన వ్యక్తి నిన్ను శరణుజొచ్చిన మీదట నీ మహామంత్రమైన గాయత్రీ మంత్రాన్ని జపించుటచే మేధావియై విద్యాభ్యాసము చేయుటలో సంపూర్ణ సమర్థుడవుతాడు. రోగి రోగంనుండి విముక్తుడై ఆరోగ్యవంతుడౌతాడు.

**27. దారిద్ మిటై కటై సబ పీరా ।**
**నాశై దుఃఖ హరై భవ భీరా ॥**

ఎలాంటి దుఃఖితుడైనా, దరిద్రుడైనా నీ శరణుపొందిన మీదట అతని సమస్త లేమీ నశించిపోతుంది. దుఃఖాలు నశించిపోతాయి. దానితోపాటు భవబంధాలనుండి అతడు విముక్తుడవుతాడు.



**28. గృహ క్లేశ చిత చింతా భారీ ।**
**నాసై గాయత్రీ భయ హారీ ॥**

విఘ్నాలను నశింపజేసే ఓ మాతా! నీ అనుగ్రహంచే కుటుంబ కలహాలు, సమస్త దురాలోచనలు దూరమవుతున్నవి. అభయ మొసంగే ఓ శక్తీ! నీవు నీ ప్రజలందరి భయసమూహాన్ని క్షణమాత్రంలో పోగొట్టుచున్నావు.

**29. సంతతి హీన సుసంతతి పావేఁ ।**
**సుఖ సంపత్తి యుత మోద మనావేఁ ॥**

నిన్ను ఆరాధించే వ్యక్తికి నీవు మంచి సంతానాన్ని ఒసంగుచున్నావు. నీ ఆరాధకులు దైవీ సంపత్తులు పొందుతున్నారు; ఆనందమయమైన జీవనాన్ని గడుపుచున్నారు.

**30. భూత పిశాచ సబై భయ ఖావేఁ ।**
**యమ కే దూత వికట నహిఁ ఆవేఁ ॥**

నీ మంత్రం జపించుటచే భూత పిశాచములలాంటి దుష్టాత్మలు భయంతో పారిపోతున్నాయి. గాయత్రీ మంత్రాన్ని జపించే వ్యక్తి సమీపానికి యమదూతలు రాలేరు. ఎందుకంటే గాయత్రీ మంత్రజప

ప్రభావంచేత వైకుంఠ ధామానికి పోయే అధికారాన్ని అతడు పొందుతాడు.

**31. జో సధవా సుమిరేఁ చిత లాఈ ।**
**అఛత సుహాగ్ సదా సుఖదాఈ ॥**

సౌభాగ్యవతియగు స్త్రీ గాయత్రీ చాలీసాను ఏకాగ్ర చిత్తంతో పఠించుటచే అఖండ సౌభాగ్యాన్ని పొందుతుంది. సుఖ దాంపత్యాన్ని అనుభవిస్తూ తన జీవితాన్ని సార్థకం చేసుకుంటుంది.

**32. ఘర వర సుఖ ప్రద లహైఁ కుమారీ ।**
**విధవా రహేఁ సత్య వ్రత ధారీ ॥**

ఈ చాలీసాను పఠించిన కన్నె పిల్లలకు అందమైన భర్త, సంపన్నమైన కుటుంబం లభిస్తాయి. ఈ చాలీసాను పఠించే వితంతువుల సత్యధర్మాలు సురక్షితంగా ఉంటాయి.

**33. జయతి జయతి జగదంబ భవానీ ।**
**తుమ సమ ఔర దయాలు న దానీ ॥**

ఓ జగన్మాతా! ఓ భవానీ! నీకు జయమగుగాక! ఓ దయామయీ! నీకు సాటియైన దయామయి, దానశీలి వేరెవరూ లేరు.



**34. జో సద్ గురు సోం దీక్షా పావేఁ ।**
**సో సాధనకో సఫల బనావేఁ ।**

సద్గురువు నుండి గాయత్రీ మంత్రదీక్ష తీసుకున్న వ్యక్తి యొక్క సాధనలన్నీ సఫలమవుతాయి. సద్గురువును పొందలేక పోయినా, నిన్ను గురువుగా భావించి చేసిన సాధనలు సఫలమవుతాయి.

**35. సమిరన కరేఁ సురుచి బడభాగీ ।**
**లహైఁ మనోరథ గృహీ విరాగీ ॥**

ఓ గాయత్రీమాతా! ఏవ్యక్తి సహజమైన శ్రద్ధాసక్తులతో నిష్ఠాపూర్వకంగా నిన్ను స్మరిస్తాడో, అతడు పరమ సౌభాగ్యవంతుడవుతాడు. ఓ జననీ! నిన్ను స్మరించుటచే గృహస్థులు, సన్యాసులు ఇరువురూ తమతమ మనోభావాలకు అనుగుణంగా శ్రేష్ఠమైన వరాల్ని పొందుతారు.

**36. అష్ట సిద్ధి నవనిధి కీ దాతా ।**
**సబ సమర్థ గాయత్రీ మాతా ॥**

వరప్రదాత అయిన ఓ జననీ! నీవు భక్తులకు ఎనిమిది రకాల సిద్ధులను (అణిమా, లఘిమా, గరిమా, ప్రాప్తి, ప్రకామ్య, వశితా,



శ్రుత, దృష్టశక్తిప్రేరణా), తొమ్మిది నిధులనూ (శంఖ, మకర, కచ్ఛప, పద్మ, మహాపద్మ, ముకుంద, కుంద, నీల, చర్యా) ప్రసాదించుటలో సమర్థురాలవు.

**37. ఋషి, ముని, యతీ, తపస్వీ యోగీ ।**
**ఆరత, అర్థీ, చింతిత, భోగీ ॥**

ఋషులు, మునులు, యతులు, తపస్వులు, యోగులు, సిద్ధజనులు, దుఃఖితులు, ధనవాంఛ కలవారు, విచారమగ్నులు, సంసారులు –

**38. జో జో శరణ తుంహారీ ఆవేఁ ।**
**సో సో మన వాంఛిత ఫల పావే ॥**

ఎవరైనా నిన్ను శరణు జొచ్చితే వారు తమ తమ మనస్సులకు అనుకూలంగా ఫలితములను పొందుతారు.

**39. బల, బుద్ధి, విద్యా, శీల స్వభాఊ ।**
**ధన వైభవ యశ తేజ ఉఛాఊ ॥**

ఓ జననీ ! నీ కృపవల్ల బలవంతులు, బుద్ధిమంతులు, విద్వాంసులు, మంచి నడవడిక గలవారు అందరూ ధనము, వైభవము,



యశస్సు, తేజస్సు, ఉత్సాహం పొందుతున్నారు.

**40. సకల బఢేఁ ఉపజేఁ సుఖ్ నానా ।**
**జో యహ పాఠ కరై ధరి ధ్యానా ॥**

**యహ చాలీసా భక్తియుత, పాఠకరే జో కోయ ।**
**తాపర కృపా ప్రసన్నతా, గాయత్రీ కీ హోయ ॥**

ఏ వ్యక్తులయితే నిన్ను శ్రద్ధాభక్తులతో నిష్ఠాపూర్వకంగా ధ్యానిస్తూ, గాయత్రీ చాలీసాను నిత్యం పఠిస్తారో, వారు శ్రేయమును, ప్రియమును (సాంసారిక, పారలౌకిక సుఖాలను) రెండింటిని పొందగల్గుతారు. వారి మీద ఎల్లప్పుడూ నీ అభయహస్తం ఉంటుంది.

**ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం ।**
**భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ ॥**

★★★

# గురుదేవుల సంక్షిప్త పరిచయం

పరమ పూజ్య గురుదేవులు పండిత శ్రీరామ శర్మ ఆచార్య ఉత్తర ప్రదేశ్‌లోని ఆగ్రా సమీపంలో గల ఆవల్‌ఖేడా గ్రామంలో శకసం ॥ 1967 ఆశ్వయుజ కృష్ణత్రయోదశీ శుభదినాన (క్రీ.శ. 1911 సెప్టెంబరు 20) సంపన్న బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. దశ వర్ష ప్రాయంలో మహామనా మదన మోహన మాలవ్యాజీ వద్ద గాయత్రీ మంత్ర దీక్షను స్వీకరించి యజ్ఞోపవీత ధారణ చేశారు. పదునైదు వర్షముల ప్రాయంలో గురుసత్తా సాక్షాత్కారం పొందారు. వారి నిర్దేశము ననుసరించి అఖండ దీపాన్ని ప్రజ్వలింపజేసి 24 సంవత్సరాలపాటు సాగే 24 లక్షల సంఖ్యగల 24 గాయత్రీ మంత్రపురశ్చరణ ప్రారంభించారు. కౌమార దశలోనే స్వాతంత్ర్య సంగ్రామ సేనానిగా పనిచేశారు. మూడుసార్లు జైలుశిక్ష ననుభవించారు. గాంధీజీని రాజకీయ గురువుగా ఎన్నుకున్నారు. మార్గదర్శనం పొందడానికి పలుమార్లు సబర్మతీ ఆశ్రమాన్ని సందర్శించారు. 1940 వసంతపంచమి నుండి "అఖండజ్యోతి" మాసపత్రిక రచన, ప్రచురణ ప్రారంభించి మొదట ఫ్రీ గంజి, ఆగ్రా



నుండి తరువాత "అఖండ జ్యోతి సంస్థాన్" , మథుర నుండి కొనసాగించారు. తమ గురుదేవులు సర్వేశ్వరానందుల నిర్దేశాల ననుసరించి హిమాలయ యాత్ర చేసి ఆరుమాసముల నుండి 1 సంవత్సరకాలం అజ్ఞాత వాసంలో కఠోర తపోసాధన చేశారు. 24 మహాపురశ్చరణలను పూర్తి చేసి 1953లో దూర్వాస మహర్షి తపః స్థలి వద్ద గాయత్రీ తపో భూమిని నిర్మించారు. అఖండాగ్నిని ప్రజ్వలింపజేశారు. 1957లో ఒక సువిశాల యజ్ఞకుండ శృంఖలతో (సహస్రకుండ) మథురలో గాయత్రీ యజ్ఞాన్ని చేసి, గాయత్రీ పరివార్‌ను సంఘటిత పరచి, గాయత్రీ మహావిజ్ఞాన గ్రంథాన్ని మూడు సంపుటాలలో ప్రచురించారు. తమ మూడవ అజ్ఞాత వాసం నుండి తిరిగి వచ్చి 1960లో నాలుగు వేదములకు సరళ భాష్యము, 108 ఉపనిషత్తుల భాష్యము, 20 స్మృతుల హిందీ అనువాదము, 18 పురాణముల పునరుద్ధరణ, దర్శనాల భాష్యం ప్రచురించారు. తర్వాత యుగ నిర్మాణ యోజన ప్రకటన, 1963లో శతసూత్ర యోజన ప్రకటన, దేశవ్యాప్తంగా సమాజ నిర్మాణ కార్యక్రమ క్రియాన్వయం చేశారు. యజ్ఞ శృంఖలా సంచాలనం, దేశవ్యాప్తంగా మంత్ర



లేఖనసాధనా ప్రసారం, 2400 కోట్ల హస్త లిఖిత మంత్ర సంగ్రహం చేశారు. ధర్మ - అధ్యాత్మ, గాయత్రీ నిర్మాణములతో కూడిన వైజ్ఞానిక అధ్యాత్మవాదంపై 3000కు మించి చిన్న పెద్ద పుస్తకాలను రచించి, ప్రచురించారు. షష్టిపూర్తి చేసుకున్న తరువాత 1971 జూన్ 20 నాడు మథురను వదలి సంవత్సరంపాటు ఉగ్రతపశ్చర్యకై హిమాలయాలకు ప్రస్థానం. ధర్మపత్ని వందనీయ మాతా భగవతీదేవిచే హరిద్వార్‌లోని శాంతికుంజం ఆరంభం. నూతన శక్తికేంద్ర సంచాలనం. జాగృతాత్మల కొరకు ప్రాణ ప్రత్యావర్తన, చాంద్రాయణ, కల్ప, సంజీవసాధన, జీవన సాధన శిబిరముల నిర్వహణ. ఒక విశాల శాంతికుంజ పరివారంగా 240 మంది సంపూర్ణ సమయదానం చేసే కార్యకర్తల ఆగమనం. 2400 శక్తి పీఠాల శిలా న్యాసం కొరకు, ప్రాణ ప్రతిష్ఠ కొరకు స్వయంగా భారతదేశ మంతటా పర్యటన. విజ్ఞాన - అధ్యాత్మల సమన్వయం, గాయత్రీ మహాశక్తి - యజ్ఞ విద్యలపై పరిశోధనల కొరకు చికిత్సక -వైజ్ఞానికులకు స్వయంగా మార్గదర్శనం చేసి బ్రహ్మ వర్చస్ శోధ్ సంస్థాన్ నిర్మించారు. ఒక పరిపూర్ణ, ఆధునిక తమ ప్రయోగశాలను 1979లో నిర్మించారు.



1984లో సూక్ష్మీకరణ పంచకోశ సాధనను ప్రారంభించారు. వజ్రోత్సవాల సందర్భంగా 108 కుండీయ గాయత్రీ మహాయజ్ఞాలు, జాతీయ ఐక్యతా సమ్మేళనాల శృంఖల దేశ వ్యాప్తంగా జరిగాయి. విప్లవాత్మక దీప యజ్ఞ నిర్ధారణ - విశ్వవ్యాప్త శృంఖల ఆరంభం. జీవన ఉత్తరార్ధంలో విప్లవ సాహిత్యలేఖనం. 21వ శతాబ్ది ఉజ్వల భవిష్య ప్రకటన. 1990 జూన్ 2వ తేదీన, గాయత్రీ జయంతి శుభదినాన గాయత్రీ మాతృ నామోచ్చారణతో మహాప్రస్థానం. తమ కార్యభారాన్ని, శక్తిని వందనీయ మాతాజీకి కార్యభారం సమర్పణ.